

ఎస్‌టి విద్యార్థుల ఉన్నత విద్య కోసం జాతీయ ఫెలోషిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2023-24 సంవత్సరానికి 'నేషనల్ ఫెలోషిప్ అండ్ ఎస్‌టి విద్యార్థుల ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్' పథకం కింద ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పిహెచ్‌డి/ఇంటిగ్రేటెడ్ ఎంఫిల్ పి హెచ్ డి ప్రోగ్రామ్‌లను అభ్యసించడానికి ఎంపికైన అభ్యర్థులకు ఫెలోషిప్ ఇవ్వబడుతుందన్నారు. కేటాయించిన 750 స్లాట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు https://fellowship.tribal.gov.in ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన కోరారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు ఈనెల 31 ఆఖరు అని తెలిపారు.

చంద్రబాబు పర్యటనలో పాత పాటే

వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

చంద్రబాబు పర్యటనలో పాత పాటే పాడారని, రాజకీయ అవసరాలు కోసం చేపట్టిన పర్యటన తప్ప జిల్లా ప్రజలకు,ప్రాజెక్టు లకు చేసిందేమీ లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జెడ్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల పర్యటన జిల్లాకు విచ్చేసిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తోటపల్లి ప్రాజెక్ట్‌ను తానే పూర్తి చేశానని చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల అనంతరం తోటపల్లి పనులు 90శాతం పూర్తి చేసినప్పటికీ కేవలం 10 శాతం పనులే మిగిలి ఉన్నాయని, అవికూడా పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించలేని చెప్పిన మాటలు జిల్లా ప్రజానీకానికి గుర్తుచేశారు. 2004 ఎన్నికల ముందు బూటకపు శంకుస్థాపన చేశారని విమర్శించారు. అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రజల్ని మోసం చేశారని అన్నారు. పార్వతీపురం ప్రాంతంలో 200 పడగల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానన్న మాటలు చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని స్పష్ట నిర్మాణ జరుగుతుందని తెలిపారు. పార్వతీపురం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి పైన, పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు పైన చేసిన వ్యాఖ్యలు తప్పుబట్టారు. వాలంటీర్ వ్యవస్థ తాను వ్యతిరేకం కాదంటూనే ఆ వ్యవస్థను తప్పుపట్టే విధంగా వక్రీకరణ సమాచారం సేకరిస్తున్నారని నిందలు మోపుతున్నారని అన్నారు.

బొత్సపై కళా పోటీ?

- యోచిస్తున్న టిడిపి అధిష్టానం
- పార్వతీపురం, కురుపాం అభ్యర్థులూ దాదాపు ఖరారు
- బాబు పర్యటనతో ఎన్నికలకు సమాయత్తమవుతున్న తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణపై టిడిపి తరఫున ఈ సారి టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావును పోటీలో దింపేదిశగా అధిష్టానం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు బుధవారం నాటి మన్యం జిల్లా పర్యటనలో పార్వతీపురం, కురుపాం అసెంబ్లీ స్థానాలను బోనెల విజయ చంద్ర, తోయక జగదీశ్వరిలకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఖరారు చేసినట్టుగా చర్చ నడుస్తోంది. ఇందుకు తగ్గట్టే వీరికి సహకరించాలంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. బాబు పర్యటనతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని తెలుగు తమ్ముళ్లు ఎన్నికల వేడి తాకింది. మంగళవారం రాత్రికి విజయనగరం చేరుకున్న బాబును కలిసేందుకు బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. వీరితో పార్టీ కార్యాలయం కళకళలాడింది. తోటపల్లి ప్రాజెక్టు పరిశీలన అనంతరం జరిగిన సభలోనూ, పార్వతీపురంలో నిర్వహించిన సభలోనూ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రెండుచోట్ల జరిగిన సభల్లో విజయచంద్ర, జగదీశ్వరిలను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ, వారికి సహకరించాలని కోరడంతో వారి అనుయాయుల్లో ఉత్సాహం నెలకొంది. ఇటు వైసిపికి చెందిన సీనియర్ నేత, మంత్రి బొత్స సత్యనారాయణ చీపురుపల్లి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం విధితమే. ఈయన రాష్ట్ర రాజకీయాల్లోనూ, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల్లో ఎత్తుకు పై ఎత్తులు వేసి, ప్రత్యర్థుల వ్యూహాలను సైతం తలకిందులు చేయగలిగిన నాయకులు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో బొత్సను టార్గెట్ చేయాలని టిడిపి అధిష్టానం యోచిస్తోంది. తద్వారా బొత్సను తన నియోజకవర్గానికి పరిమితం చేస్తే, ఉత్తరాంధ్ర మొత్తం ఆయన ప్రభావం లేకుండా ఉంటుందన్నది టిడిపి ఎత్తుగడ. ఇటీవల జరిగిన నియోజకవర్గ సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. ఈ ప్లాన్ అమలు కావాలంటే గత ఎన్నికల్లో పోటీచేసిన కిమిడి నాగార్జున సరిపోరని, అందువల్ల సీనియర్ నేతగా, మాజీ మంత్రిగా గుర్తింపువున్న కళా వెంకటరావును దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. బొత్సను కళా వెంకటరావు ఢీటుగా ఎదుర్కొంటారనేది టిడిపి ఆలోచనగా తెలుస్తోంది. కళా నివాస ప్రాంతం కూడా జిల్లాల పునర్విభజనలో భాగంగా విజయనగరం జిల్లాలో అంతర్భాగమైంది. ఈనేపథ్యంలో ఆయన రాజకీయాలను ప్రభావితం చేయగలుగుతారని పలువురు విశ్లేషిస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గం టిడిపిలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న త్రిమూర్తులు రాజుకు కూడా ఈ రకమైన సంకేతాలు పార్టీ ఇచ్చినట్లుగా చర్చ నడుస్తోంది. బొత్సకు ఢీటైన అభ్యర్థిని ఎవరు వచ్చినా మనస్ఫూర్తిగా పనిచేయాలంటూ కోరినట్టు సమాచారం. ఈనేపథ్యంలో చీపురుపల్లి రాజకీయాలు ఆసక్తికరంగా మారనున్నాయనే చర్చ నడుస్తోంది.

వీరఘట్టం రోడ్డుషోలో పాల్గొన్న చంద్రబాబు

సైకో పాలనకు చరమగీతం పాడాలి

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-పాలకొండ/వీరఘట్టం

రాష్ట్రంలో సైకో పాలన జరుగుతుందని, అందరూ కలిసి చరమగీతం పాడాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం పార్వతీపురం మీదుగా ప్రజాభేరి యాత్రలో భాగంగా వస్తుండగా కార్నర్ పాయింట్ వద్ద కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయన వాహనం దగ్గరకు వెళ్లి జై సిఎం అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన అక్కడ ఉన్న వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ సిఎం పదవి తనకు కొత్తేమికాదని, రాష్ట్రం బాగుపడాలంటే జగన్మోహన్‌రెడ్డిని అందరూ వ్యతిరేకించాలన్నారు. పాలకొండ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, మరలా తాము అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

మద్యం ద్వారా వచ్చే డబ్బులు ఏమవుతున్నాయి

పక్క రాష్ట్రం నుంచి మద్యం సరఫరా అవుతుందని, వాటికి సంబంధించి డబ్బులు ఏమవుతున్నాయని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా రోడ్డుషో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే సైకో పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టిడిపికి అందరూ అండగా నిలవాలని, రాబోయే రోజుల్లో టిడిపికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు, పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ, మండల అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, సీనియర్ నాయకులు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, పొన్నాడ నాగేశ్వరరావు, గొర్లె హరిబాబు, పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మండల యువత అధ్యక్షులు మాచర్ల అనీల్, బల్లా హరిబాబు, తూముల రమేష్, చింతా ఉమామహేశ్వరరావు, పి.మహేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల స్వీకరణ

కొప్పెర్ల పంచాయతీకి 9 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - పూసపాటిరేగ

స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు గురువారంతో ముగిసింది. పూసపాటిరేగ మండలంలోని కొప్పెర్ల పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికకు గురువారం ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి. అనారోగ్యంతో మృతి చెందిన పైడి రమణ భార్య పైడి పార్వతమ్మతో పాటు పైడి విజయలక్ష్మి, లంకలపల్లి కళ్యాణి సర్పంచ్ అభ్యర్థిలుగా నామినేషన్ ధాఖలు చేసారు. వీరికి స్థానిక వైసిపి, టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. వీరితో పాటు వైసిపి రెబల్ అభ్యర్థి శంకాబత్తులు సత్తిబాబుతో పాటు ఆయన భార్య పద్మావతి సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. జనసేన మద్దతుదారులు బావిశెట్టి నారాయణ రావు, బావిశెట్టి వినోద్ నామినేషన్‌లు ధాఖలు చేసినట్లు కొప్పెర్ల పంచాయతీ ఎన్నికల ఆర్ఒ డి. శ్రీనువాసరావు తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనువాసరావు, వైస్ ఎంపిపి అల్లాడ రమేష్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారీ అప్పడుదొర, పంచాయతీ నాయకులు పుప్పాల లక్ష్మినారాయణ, ఆకిరి జగదీష్, ఉప సర్పంచి లంకలపల్లి రాజారావు, బి. రమేష్, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కొప్పెర్ల పంచాయతీలో నామినేషన్ దాఖలు చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి

టిడిపి అదిష్టానం అసంతృప్తి

కొప్పెర్ల పంచాయతీలో జరిగే సర్పంచ్ ఉప ఎన్నికకు టిడిపి నుండి నామినేషన్ వేయకపోవడంపై ఆ గ్రామ టిడిపి నేతలపై అధిష్టానం అసంతృప్తి వ్యక్తం చేసింది. మృతి చెందిన స్థానాన్ని వదిలేయడం టిడిపి సంసృతి అన్నారు. అయితే వైసిపి రెబల్ అభ్యర్థితో పాటు జనసేన కూడా నామినేషన్ వేసిందన్నారు. అలాంటప్పుడు టిడిపి కూడా నామినేషన్ వేసి ఉండాల్సిందని మండల పార్టీ అధ్యక్షులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వైసిపి మద్దతు దారుకు టిడిపి మద్దతు ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై పై అధిష్టానంకు సమాదానం చెప్పుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

కొత్తవలస : మండలంలో కాటకాపల్లి, తుమ్మికాపల్లి పంచాయతీల్లో ఒక్కో వార్డు సభ్యుల ఉప ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ గురువారం సాయంత్రంతో పూర్తయింది. రెండు చోట్ల ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కర్రి ధర్మారావు తెలిపారు.

మెంటాడ : మండలంలోని గుర్ల 5వ వార్డు, చింతలవలస 5వ వార్డు ఉపఎన్నికకు ఒక్కో నామినేషన్ దాఖలయ్యాయని ఎంపిడిఒ త్రివిక్రమరావు తెలిపారు.

జగనన్న కాలనీలో పైపులైన్ వేయాలి

మున్సిపల్ అధికారులకు పబ్లిక్ హెల్త్ ఎస్ఇ సూచన

ప్రజాశక్తి-బొబ్బిలి

జగనన్న కాలనీలకు తాగునీరు సరఫరా చేసేందుకు పైపులైన్ పనులు చేపట్టాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను పబ్లిక్ హెల్త్ ఎస్ఇ గణపతి ఆదేశించారు. జగనన్న కాలనీ, మున్సిపల్ ప్రధాన పంపు హౌస్, ఇందిరమ్మ కాలనీలో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను సిఎం జగన్మోహన్ రెడ్డి త్వరలో ప్రారంభిస్తారని చెప్పారు. పైపులైన్ ఏర్పాటు చేయాలని, రోడ్లు, కాలువలు నిర్మించాలని ఆదేశించారు. సీతానగరం మండలం సువర్ణముఖి నది నుంచి నూతనంగా వేస్తున్న పైపులైన్ పనులు వేగవంతం చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక సూచనలు చేశారు. ఆయనతో పబ్లిక్ హెల్త్ ఇఇ దక్షిణామూర్తి, మున్సిపల్ డిఇ రవికుమార్, ఎఇ సురేష్ ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న పబ్లిక్ హెల్త్ ఎస్ఇ గణపతి

జెజెఎం నిధులు రూ.902 కోట్లు మంజూరు

బొబ్బిలి : జిల్లాలో తాగునీటి ప్రాజెక్టులు నిర్మాణానికి జలజీవన్ మిషన్ నిధులు రూ.902 కోట్లు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎ.వి.ఎస్.రాజన్ చెప్పారు. గురువారం బొబ్బిలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జెజెఎం కింద మొదటి విడతలో 1111 ప్రాజెక్టులకు రూ.200 కోట్లు, రెండో విడతలో 1300 ప్రాజెక్టులకు రూ.702 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. మొదటి విడతలో 631 పూర్తి చేశామని చెప్పారు. 432 ప్రాజెక్టులు వివిధ నిర్మాణ దశల్లో ఉండగా, 48 ప్రాజెక్టుల పనులు ప్రారంభం కాలేదని వివరించారు. రెండో విడతలో 1300 ప్రాజెక్టులకు రూ.702 కోట్లు మంజూరుకాగా, మొదటి విడత టెండర్లకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెలిపారు. రెండోసారి టెండర్లు పిలుస్తున్నామని చెప్పారు. పెద్ద కాంట్రాక్టర్లు టెండర్లు వేసేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు 421 పనులకు రూ.11 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. 115 పనులు ప్రారంభించి, 52 పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయనతో డిఇ పిఎంకె రెడ్డి, ఎఇలు ఉన్నారు.

అధికారుల పర్యవేక్షణ పెరగాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి, దేవి ● మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై అసంతృప్తి

ప్రజాశక్తి-విజయనగరం

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లు, ఎంఎల్ఎస్ పాయింట్లపై అధికారులు పర్యవేక్షణ మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మీరెడ్డి, జి.దేవి అన్నారు. జిల్లా పర్యటన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. తాము క్షేత్రస్థాయిలో గమనించిన అంశాలను వివరించారు. మధ్యాహ్న భోజన పథకంలో, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం చక్కని మెనూ అమలు చేస్తోందని, బడ్జెట్‌ను పెంచి, బిల్లులను కూడా త్వరగానే చెల్లిస్తోందని అన్నారు. అయితే ఈ పథకం అమల్లో క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని అన్నారు. వంట రుచికరంగా చేయకపోవడం వల్ల తినలేకపోతున్నారని చెప్పారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా వంట చేయడం లేదని, అరకొరగా వడ్డిస్తున్నారని అన్నారు. ఎంఇఒలు, హెచ్ఎంలు పర్యవేక్షణ పెంచి, రుచికరంగా వంట చేసేలా చూడాలని కోరారు. సరుకుల స్టాకు విషయంలో లోపాలను గుర్తించినట్లు చెప్పారు. కెజిబివిల్లో సరకులు పూర్తిగా అయిపోయిన వారం రోజులవరకూ, కొత్త సరుకులు రావడం లేదని, దీనివల్ల విద్యార్థులకు కొన్నిరోజులపాటు భోజనం సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల నుంచి హాస్టళ్లకు ఆహార పదార్థాల సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. కొన్ని హాస్టళ్లలో ముదిరిపోయిన కూరగాయాలతో, నాసిరకంగా వంట చేస్తున్నారని చెప్పారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద కాటాలు సక్రమంగా లేవని, ఎండియు వాహనాలకు కొంత తక్కువ తూకంతో బియ్యం అందుతున్నాయని చెప్పారు. తమ పర్యటనలో జిల్లా అధికారులు పాల్గొనకపోవడం పట్ల కమిషన్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో డిఎస్ఒ కె.మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి, ఐసిడిఎస్ పీడీ బి.శాంతకుమారి, విద్యాశాఖ సహాయ సంచాలకులు బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమాధికారి చంద్రశేఖర్, ఆహార భద్రతాధికారి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి

బిఎల్ఒ యాప్‌లో ఓటర్ల వెరిఫికేషన్

విజయనగరం : ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలనను ఈనెల 31లోగా పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు తో ఓటర్ల జాబితా సవరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమావేశం అనంతరం ఇన్చార్జ్ కలెక్టర్ ఆర్ఒ లతో మాట్లాడుతూ అర్హత ఉండి ఓటరు గా నమోదు కాని వారి నుండి ఫారం 6 తీసుకొని ఓటరుగా చేర్పించాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు, మరణించిన వారు, బదిలీ అయిన వారి ఓటర్ల వివరాలను వెరిఫై చేసి బిఎల్ఒ యాప్ లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ గడువు ముగుస్తున్నందున సెలవుల్లో కూడా బిఎల్ఒలు పని చేసేలా చూడాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ గణపతి రావు, ఆర్‌డిఒలు సూర్య కళ, అప్పారావు, ఎస్‌డిసిలు నూకరాజు, సూర్యనారాయణ, ఎడి సర్వే తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలు ఉధృతం

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో విజయగౌరి

ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నినాదాలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-బొబ్బిలి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి అన్నారు. పట్టణంలో గురువారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంఘం జెండాను విజయగౌరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగాన్ని నాశనం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానంతో విద్యారంగానికి తీవ్ర నష్టమని, దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్, కార్యదర్శి కేశవ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, అనంత్, కృష్ణదాస్, రమేష్, పాల్గొన్నారు.

గరివిడి : స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం 50వ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాసు ఆవిష్కరించారు. అనంతరం పతాక గేయాలను ఆలపించి స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగాన్ని పరిరక్షించాలని, బదిలీ అయి రెండు నెలలు అయినా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదని అన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని, సిపిఎస్‌ని రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్దరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మీసాల అప్పలనాయుడు, జిల్లా అకడమిక్ కమిటీ సభ్యులు బి. రాజశేఖర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు మీసాల రవికుమార్, సూరి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

ఇకెవైసిపై దృష్టి పెట్టండి

బిసి కార్పొరేషన్ ఇడి పెంటోజీరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ద్వారా లబ్ధిదారులకు డిబిటి ద్వారా అందుతున్న పథకాలు ఇకెవైసి సమస్య వల్ల కొంతమందికి పడటంలేదని కావున సచివాలయ స్థాయిలోనే ఈ సమస్యకు పరిష్కారం చూడాలని బిసి కార్పొరేషన్ ఇడి బి.పెంటోజీరావు కోరారు. గురువారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత, చేదోడు, కాపునేస్తం, వాహనమిత్ర,విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, విదేశీవిద్య, నేతన్న నేస్తం తదితర పథకాలు ఇకెవైసి సమస్య వల్ల కొంతమంది లబ్ధిదారులకు అందడం లేదని అన్నారు. ఆయా శాఖ అధికారులు సచివాలయం స్థాయి లోనే ఈ సమస్యకు పరిష్కారం చూడాలని కోరారు. సమావేశంలో ఎస్‌సి కార్పొరేషన్, బిసి, ఎస్‌సి సంక్షేమ శాఖ, విద్యా, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిసి కార్పొరేషన్ ఇడి పెంటోజీరావు

చంద్రబాబుపై అక్రమ కేసులు సిగ్గుచేటు

ప్రజాశక్తి- గరివిడి

పుంగనూరు ఘటనలో వైసిపి ప్రభుత్వం తన తప్పులను కప్పి పుచ్చుకోవటానికే చంద్రబాబు, టిడిపి నాయకులు పై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. గురువారం చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వానికి తప్పుడు కేసులు పెట్టడం అలవాటైపోయిందన్నారు. చంద్రబాబు రాకకు ఒక రోజు ముందు అక్కడ వైసిపి నాయకులు, కార్యకర్తలు.. సభ ఎలా జరుగుతుందో అని సెల్ ఫోన్లో మెసేజ్‌లు చేసుకున్నారన్నారు. ఈ విషయం తెలిసిన ఇంటిలిజెన్సీ, పోలీస్ శాఖ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, ఆరతి సాహు, సప్ప సూరప్పుడు, వెంపడాపు లక్ష్మనాయుడు, లెంక చిన్నారావు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ రాష్ట్ర పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 12,13 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరుగు 9వ అంతర్ జిల్లాల జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా టీమ్ ఎంపిక గురువారం విజ్జీ స్టేడియంలో జరిగింది.ఉమ్మడి విజయనగరం జిల్లాల నుండి సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొనగా ఇప్పి, ఫాయిల్ ,సేబర్ విభాగాల్లో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడలశాఖ అధికారి బి.రామ్ గోపాల్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఎంపిక ప్రక్రియ కోచ్ చారిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.

మ్యూజిక్ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరంకోట

రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ 2వ శాఖను నగరంలోని కొత్తపేటలో రోటరీ క్లబ్ ఆధ్వర్యాన గురువారం ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో ప్రారంబించారు. రోటరీ క్లబ్, ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా ఈ అకాడమీని నడుపుతున్నారు. రోటరీ క్లబ్ తరపున డాక్టర్ ఎం. వెంకటేశ్వర రావు, కార్యదర్శి నీతా విజ్వాని, ఉసిరికల చంద్రశేఖర్ రావు, డివిజన్ కార్పొరేటర్ రమాదేవి ,భవన చైర్మన్ ధవళ సర్వేశ్వర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి, గౌరవాధ్యక్షులు డాక్టర్ డివి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ప్రతీ మంగళ, గురు, శనివారాలలో సాయంత్రం 4 నుండి 7 వరకు ఈ అకాడమీలో శాస్త్రీయ సంగీతం, భక్తిసంగీతం, మృదంగం, వయోలిన్, కీబోర్డు తదితర గాత్ర, జంత్ర వాయిద్యాలతో పాటు హరికథలో కూడా శిక్షణ ఉంటుందని తెలిపారు. నామమాత్రపు రుసుముతో ఇక్కడ సంగీత విద్యానభ్యసించవచ్చని ప్రిన్సిపాల్ మండపాక రవి తెలిపారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మైనారిటీలు, ప్రజా సంఘాల నాయకులు

మణిపూర్ హింసాకాండపై నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-విజయనగరంకోట

మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ, మారణహోమం, మహిళలపై అరాచకాలకు నిరసిస్తూ గురువారం నగరంలో ఎస్‌సి, ఎస్‌టి,క్రిస్టియన్, ముస్లిం, ఇతర మైనార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన శాంతి ర్యాలీ నిర్వహించారు. కోట కూడలి వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ మూడు లాంతర్లు, గంటస్తంభం, ఎన్‌సిఎస్ రోడ్డు, వైఎస్సార్ కూడలి, కంటోన్మెంట్ స్కూల్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మణిపూర్ ఘటనపైన, అక్కడి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరిపైన నినదించారు. మణిపూర్‌లో బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలని, అక్కడ శాంతిని నేలకొల్పాలని డిమాండ్ చేశారు. మణిపూర్ బాధితులకు దేశమంతా బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ నజీర్ నేతృత్వం వహించగా క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఆర్ఎస్ జాన్, ప్రేమానందం తోడ్పాటును అందించారు.

ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఎల్ఐసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒఐ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.నాయుడు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ పరిధిలోని అన్ని జిఎస్‌టిలను రద్దు చేయాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ పరిమితిని పెంచి ప్రీమియం తగ్గించాలని, కమీషను పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.నారాయణరావు, వెంకట్, వీరభద్రుడు, నాయుడు పాల్గొన్నారు.

హిందీ పాఠ్య పుస్తకాలు వచ్చేశాయి

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని దేవుదల కెజిబివిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హిందీ పాఠ్య పుస్తకాలు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఏడాది 10వ తరగతి విద్యార్థులకు హిందీ పాఠ్యపుస్తకాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బుధవారం ఆకస్మిక తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర్ రెడ్డిని విద్యార్థులు అడిగారు. దీనిపై డిఇఒ స్పందించి రాజాం ఎంఆర్‌సికి వెళ్లి హిందీ పాఠ్యపుస్తకాలు తెచ్చుకోవాలని కస్తూరిబా గాంధీ ప్రత్యేక అధికారి లక్ష్మిని ఆదేశించారు. గురువారం కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు హిందీ పాఠ్యపుస్తకాలు ప్రత్యేక అధికారి లక్ష్మి, ఏసి సూర్యారావు అందజేశారు.

యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్లకు గురువారం మరమ్మతు పనులు చేపట్టారు. బుధవారం డిఇఒ లింగేశ్వర్ రెడ్డి ఆకస్మిక తనిఖీల్లో మరుగుదొడ్లు నిర్వహణ బాగోలేదని తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించడంతో స్కూల్ కాంప్లెక్స్ ప్రతినిధులు కర్నేన గౌర్నాయుడు, పాఠశాల హెచ్ఎం సమావేశం ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఒక్కరోజులో మరమ్మతులు చేపట్టి ఫోటోలు తీసి డిఇఒకు పంపించినట్లు వారు తెలిపారు.

శుద్ధజల కుళాయి ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అన్నదానం, విద్యాదానం చేసేవారిని తరచూ చూస్తుంటాం. కానీ జలదాతలు అరుదుగా వుంటారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న విటి అగ్రహారానికి చెందిన మండపల్లి వెంకటరాజు తమ తల్లిదండ్రుల పైడిశెట్టి, సుగుణవతి జ్ఞాపకార్థం ఐదు కుళాయిలు ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేసి వాటికి శుద్ధజల యంత్రాలు సమకూర్చారు. వీటిని స్థానిక 26వ కార్పొరేటర్ బాలి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో మంచినీటి ఎద్దడి లేకుండా తన సొంత ఖర్చులతో కుళాయిలు ఏర్పాటు చేసిన వెంకటరాజు కుటుంబ సభ్యులను అభినందించారు.

వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - నెల్లిమర్ల

కొండవెలగాడకు చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను మాజీ ఎంపిపి సువ్వాడ వనజాక్షి గురువారం పద్మావతి నగర్‌లో అభినందించారు. కోచ్ చల్లా రాము దగ్గర శిక్షణ పొందుతూ నేషనల్, ఇంటర్నేషనల్ ద్వితీయ, తృతీయ స్థానాల్లో పతకాలు సాధించిన గురునాయుడు, హరిక, పావనిలను ఆమె అభినందించారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నగర పంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై గురువారం కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ తన కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంబంధిత వార్డు ఎమినిటీస్ సెక్రటరీలు చేపడుతున్న పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించి పూర్తిచేయాలన్నారు. నవరత్నాలు పేదలందరికి పథకం ద్వారా గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. వీధి లైట్లు, నీటి సరఫరాలో ఏర్పడుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు.

డైట్‌లో సీటు రాని విద్యార్థులకు మరో అవకాశం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

డైట్ సెట్ 2023లో అర్హతసాధించి సీటు రాని విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తున్నట్లు డైట్ ప్రిన్స్‌పాల్ ఎన్. తిరుపతి నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డైట్ సెట్‌లో అర్హత సాధించి సీటురాని ఇతర కళాశాలలు వెళ్లలేని అభ్యర్థులకు రెండో దశలో డైట్‌లో ప్రవేశం పొందడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీనిలో భాగంగా అభ్యర్థులు ఈనెల 11, 13 తేదీల్లో అంతర్జాలంలో వెబ్ ఆప్షన్ పెట్టుకోవాలని కోరారు.

ఎంపిపి సత్యవంతుడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వేపాడ

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి దొగ్గ సత్యవంతుడు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయనకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, దాయిరి ముత్యాలమ్మ, అధికారులు, ప్రజాప్రతినిధులను శుభాకాంక్షలు తెలియజేశారు.

పాటూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-వేపాడ

మండలంలో పాటూరు గ్రామంలో గురువారం పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న కాలువల్లో పూడికలను తొలగించారు. ఈ పనులను కార్యదర్శి సంధ్య పర్యవేక్షించారు.

నేడు మెంటాడ మండల సమావేశం

ప్రజాశక్తి-మెంటాడ

మెంటాడ మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ త్రివిక్రమరావు తెలిపారు. సమగ్ర సమాచారంతో అధికారులు హాజరుకావాలని కోరారు.

14న సంగీత కళాశాలలో నా మట్టి-నా దేశం

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఈనెల 14,15 తేదీల్లో మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నా మట్టి-నాదేశం, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కెవివిఎల్ఎన్ శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు సుమారు వంద మంది విద్యార్థులతో జాతీయ జెండా చేతబూని కళాశాల నుంచి ఎల్లమ్మగుడి, కోట జంక్షన్, గురజాడ స్వగృహం, బిఎస్ఎన్ఎల్ మీదుగా తమ కళాశాల వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. 15న కళాశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

4,834 కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం కోట

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 4,834 కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా చేపట్టారు. స్థానిక మహారాజ సంస్కృత ఉన్నత పాఠశాల వేదికగా డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్. భాస్కరరావు, స్థానిక కార్పొరేటర్ సుమతి, ఇతర వైద్యాధికారులు పాల్గొని జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానికంగా విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ భాస్కరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4,834 కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టామని ఒకే రోజు 3.60 లక్షల మంది పిల్లలకు మాత్రలు అందజేసేందుకు లక్ష్యం ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. మిగిలిన వారికి 17వ తేదీన ప్రత్యేక డ్రైవ్ ద్వారా మాత్రలు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ ద్వాదశి సుమతి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ రవి కుమార్, సంస్కృత ఉన్నత పాఠశాల హెచ్ఎం లలిత కుమారి, ఉపాధ్యాయులు, డెమో చిన్నితల్లి, ఎపిడిమిక్ సెల్ ఇన్చార్జి సత్యరాజ్, ఆర్‌బిఎస్‌కె ఇన్చార్జి లోక్‌నాథ్ ప్రశాంత్ పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. సుభ అధ్యక్షతన నులిపురుగులు దినోత్సవం నిర్వహించారు.

విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్న డిఎంహెచ్ఒ భాస్కరరావు

రాజీవ్‌నగర్ కాలనీ యుపిహెచ్‌సి హెల్త్ సెక్రటరీ పి.వరలక్ష్మి, ఆశా కార్యకర్త లీల పాల్గొన్నారు.

బొండపల్లి : బొండపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంపిపి చల్ల చలం నాయుడు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ, వైస్ ఎంపిపి ఈశ్వరరావు, ఎంఇఒ అల్లు వెంకటరమణ, వైస్ సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

రామభద్రపురం : నాయుడువలస పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు జెసి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస : కొత్తవలస, వియ్యంపేట పిహెచ్‌సిల పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఎంపిడిఒ పద్మజ ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు సీతల్‌వర్మ, గోపాలకృష్ణ, ఎంఇఒ శ్రీనివాసరావు, ఇఒ నరసింహారావు, ఈశ్వరరావు, సిబ్బంది సత్యారావు, ఎఎన్ఎం భవాని పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణంలోని వేణుగోపాల మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ నులిపురుగుల నివారణకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, కౌన్సిలర్లు బొత్స రమణమ్మ, తెంటు పార్వతి, శ్రీలక్ష్మి, కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

శృంగవరపుకోట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేవశరావు పాల్గొన్నారు.

గజపతినగరం : మరుపల్లి కెజిబివిలో పిహెచ్‌సి వైద్యాధికారులు ఎం.సాయికృష్ణారెడ్డి, అనూజ్ రాయ్ ఆధ్వర్యంలో జెడ్‌పిటిసి గార తవుడు డి-వార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్, సర్పంచ్ లెంక రామలక్ష్మి పాల్గొన్నారు.

వేపాడ : విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ఎంపిపి డి.సత్యవంతుడు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, డాక్టర్ ఎ.ధరణి, డాక్టర్ కె.రాజు, హెచ్ఎం శ్రీవల్లి, సిహెచ్ఒ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైరిసాగరం సుందరీకరణకు శంకుస్థాపన

ప్రజాశక్తి-బొబ్బిలి

బైరిసాగరం చెరువు సుందరీకరణకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరిసాగరం చెరువు సుందరీకరణకు ప్రభుత్వం రూ.1.10 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. చెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. యుద్ధ స్తంభం సుందరీకరణకు గతంలో తాను ఎమ్మెల్యేగా పని చేసిన సమయంలో నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. బైరిసాగరం చెరువు ఆధునీకరణ తర్వాత బోటు షికారుకు ప్రతిపాదనలు చేస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చోడిగంజి రమేష్ నాయుడు, కె.పెదరాములు, తెంటు పార్వతి, ఎస్.లక్ష్మి, పి.ఉమా శంకర్ పాల్గొన్నారు.

గొల్లపల్లిలో అభివృద్ధి పనులకు

పట్టణంలోని గొల్లపల్లిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంబంగి శంకుస్థాపన చేశారు. 10, 11 వార్డులలో రూ.25లక్షలతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కాంట్రాక్టరుకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు పాల్గొన్నారు.

బైరిసాగరం సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

రోగులకు నాణ్యమైన సేవలు

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు కోరారు. స్థానిక సిహెచ్‌సిలో గురువారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసేందుకు సర్కారు పనిచేస్తుందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సేవలపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సూపరింటెండెంట్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా నియమించిన మత్తు వైద్యులను వారానికి మూడు రోజులు బాడంగి ఆసుపత్రికి డెప్యుటేషన్ వేయడంతో బొబ్బిలి ఆసుపత్రిలో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. డెప్యుటేషన్ రద్దు చేయాలని, లేకుంటే నాలుగు రోజులు బొబ్బిలిలో, రెండు రోజులు బాడంగిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే శంబంగి సానుకూలంగా స్పందించారు. ఆసుపత్రిలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి, పాడైపోయిన మంచాలను వేలం ద్వారా అమ్మేందుకు తీర్మానించారు. సమావేశంలో వైద్య సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సకాలంలో విధులకు హాజరు కావాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

పారిశుధ్య విభాగ ఉద్యోగులు, కార్మికులు విధులకు సకాలంలో హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు కోరారు. మున్సిపల్ శానిటరీ మస్తర్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. హాజరు రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అనుమతులు లేకుండా సెలవు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షెడ్యూల్ ప్రకారం మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నగర పంచాయతి పరిధిలోని జరజాపుపేట 16వ వార్డులో గురువారం ఎట్టకేలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 3లక్షలతో ఒక సిసి రోడ్డుకు, రూ. 2.75లక్షలతో మరో సిసి రోడ్డుకు నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వార్డు కౌన్సిలర్ పాండ్రంకి సత్యవతి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మద్దిల వాసు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, కనకల హైమావతి పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

ప్రజాశక్తి-విజయనగరం కోట

పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో చరమ గీతం పాడాలని బిజెపి నాయకులు అన్నారు. పంచాయతీ నిధులను పక్కదారి పట్టిస్తున్న వైసిపి ప్రభుత్వ తీరుకు నిరసనగా గురువారం బిజెపి ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని, విజయనగరం నియోజకవర్గ కన్వీనర్ బొబ్బిలి శ్రీనివాస్ రావు, నాయకులు గద్దె బాబురావు, తీగల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి హోదా కల్పించాలని దళిత క్రైస్తవుల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం

ఎస్‌సి హోదా కల్పించాలని కోరుతూ దళిత క్రైస్తవులు గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఆలిండియా కేథలిక్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫెడరేషన్, వివిధ దళిత ఆదివాసి మైనారిటీ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి . చిట్టిబాబు, బుంగ బానుమూర్తి, ఎం. యేసురత్నం, అలజంగి రవికుమార్, ఎ.కరీమ్, గంటా డేవిడ్, గులిపల్లి రాజు, వరప్రసాద్, కోఆర్డినేటర్ కె వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి- డెంకాడ

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. భోగాపురం మండలంలోని రామచంద్రంపేట, తోటపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. తనను, సిఎం జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్య నారాయణ, నాయకులు పడాల భానుప్రకాశ్, వైస్ ఎంపిపి రావాడ బాబు, సుందర హరీష్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : నగరంలోని 25వ డివిజన్ ఉల్లివీధి ప్రాంతంలో నిర్వహించిన గడప గడపకూ కార్యక్రమంలో డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఏ విధంగా చేరువవుతున్నాయి,ప్రజాస్పందన, స్థానిక సమస్యలపై ఆరా తీశారు. సమీపంలో ఉన్న అంబా భవాని ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, జోనల్ ఇన్‌ఛార్జి బోడసింగి ఈశ్వరరావు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదారి శెట్టి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని పతివాడ పంచాయతీ బర్రిపేటలో వైసిపి నుండి మత్స్యకార నాయకుడు బర్రి నూకరాజుతో పాటు 100 కుటుంబాలు టిడిపిలో చేరాయని నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగారాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం బర్రిపేటలో మండల టిడిపి అధ్యక్షులు మహంతి శంకరావు అధ్వర్యంలో జరిగే సమావేశంలో వారందరికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రవేశ పెట్టే మేనిఫెస్టోపై ఆకర్షితులై పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. మత్స్యకార నాయకుడు బర్రి నూకరాజు, టిడిపి నాయకులు పతివాడ తమ్మునాయుడు, మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి దంగా భూలోక, సర్పంచ్ ఆకుల పైడిరాము, నాయకులు ఆకుల రామునాయుడు, కంది ఆదినారాయణ, పతివాడ వెంకటరమణ, నమ్మి రమణ, ఆకుల రమణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో కర్రోతు బంగార్రాజు, మహంతి చిన్నంనాయుడు

పినతాడివాడలో నా భూమి - నా దేశం

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలోని పినతాడివాడ ఉన్నత పాఠశాలలో గురువారం నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం, అమరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ డిడి. స్వరూపారాణి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లెంక లక్ష్మణరావు, ఎపిఒ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి జగదీష్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: మండలంలోని సీతారాముని పేట ప్రాథమిక పాఠశాలలో గురువారం నాభూమి నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఎంపిడిఒ జి. గిరిబాల ఆధ్వర్యంలో నిర్వమించారు. ఎపి టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు దేశం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవటం ఎంతో గర్వకారమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబరికి రామారావు, బొట్లు సత్యం, సచివాలయం అధికారిని అనూష, డిడిఒ ధరణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరక ముడిదాం: ఆజాద్ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాచగుమడాం గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 'నా భూమి -నా దేశం శిలా ఫలకాన్ని గ్రామ సర్పంచ్ అల్లూరు సుధ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ శిలా ఫలకంపై ప్రధాన మంత్రి, సిఎం సందేశం, దేశ స్వాతంత్రం కోసం పాటు పడి ప్రాణాలు కోల్పోయిన వారి పేర్లు ముద్రించారు. వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కర్యాక్రమంలో ఎపిడి ఎస్ పెదప్పల నాయుడు, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

సత్య కళాశాల విద్యార్థి పల్లవికి అభినందనలు

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని ఎస్. పల్లవి ఇటీవల జరిగిన ఏషియన్, కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు, వెండి పతకాలను సాధించినందుకు గురువారం కోచ్ చల్లా రామును, పల్లవిని ఘనంగా సత్కరించారు. అతిథులుగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సెట్విజ్ ఇసిఒ రామ గోపాల్, కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు వీరిని సత్కరించారు. పల్లవి ఎంతో అంకిత భావంతో లక్ష్యం పైనే దృష్టి పెట్టడం వల్ల నేడు ఇంతటి విజయాన్ని సాధించ గలిగిందని అన్నారు. విద్యార్థులు ఇటువంటి వారిని చూసి స్ఫూర్తిని పొందాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ సత్య వేణి, ఎన్ ఎస్ఎస్ ఆఫీసర్ బి. సూరపు నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీతం లో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీతం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు యువతలో ఉన్న దాగి ఉన్న శక్తిని బయటకి తీసుకురావడానికి ఉపయోగపడతాయని అన్నారు. మొదటి సంవత్సర విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. ఎస్‌విఎన్ నగర్‌లో నారాయణ ఒలింపియాడ్ స్కూలులో విద్యార్థులకు నాయకత్వ లక్షణాల పెంపొందించే కార్యక్రమంలో భాగంగా మంత్రి వర్గ సంస్థాపన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైసన అప్పారావు మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్, సత్వర నిర్ణయాలు, స్వయం నిర్ణయ అధికారం, టీమ్ వర్క్, ప్రణాళికా బద్ధంగా వ్యవహరించడం, సామర్ధ్యాలు పెంపుదల, సామాజిక సమస్యల పరిష్కార మార్గాలు, వత్తిడిని జయించడం విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని,ఉపాధ్యాయ సిబ్బందికి తల్లి దండ్రులకు విలువలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల ఉత్తరాంధ్ర డిప్యూటీ జనరల్ మేనేజర్ హనుమంత రావు, ఎజిఎం శివరాం, ఆర్ఐ రాజేష్, ప్రిన్సిపల్ శ్యామ్, కోఆర్డినేటర్ వెంకట సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

నేడు ఎస్‌టి కమిషన్ చైర్మన్ రాక

విజయనగరం : ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు శుక్రవారం జిల్లాకు రానున్నారు. మూడు రోజులు పాటు ఆయన అందుబాటులో ఉంటారని, ఏవైనా సమస్యలపై ఆయనకు వినతులు ఇచ్చేందుకు అవకాశం ఉందని గిరిజన సంక్షేమ సాధికారిత జిల్లా అధికారి టి.చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజనులు వినియోగించుకోవాలని కోరారు.

మొక్కజొన్న పంట పరిశీలన

నెల్లిమర్ల : మండలంలోని బూరాడపేట గ్రామంలో ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్తలు డాక్టర్ కె లక్ష్మణ రావు, డాక్టర్ స్వాతి గురువారం మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొక్కజొన్నలో కత్తెర పురుగు గుర్తించి నివారణకు ఇమామేక్టిన్ బెంజోఏట్‌ఏ 80 గ్రాములు ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. నీరు లేక వడలి పోయిన మొక్కలకు నానో యూరియా ఎకరాకు 500మిల్లీ లీటర్లు, 19-19-19ఏ కేజీ ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ, వివిఎ వేణు, వసంత, నాయకులు రామారావు, రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మాస్త్రం తయారీపై అవగాహన

గుర్ల : మండలంలోని జమ్ము పేటలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కురుమనెల్లి శ్రీనివాసరావు 20 ఎకరాలు విస్తరణంలో వరి పంటను సాగుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో పంటపై చీడ, పీడల నివారణ కోసం బ్రహ్మాస్త్రం తయారీ విధానాన్ని ప్రకతి వ్యవసాయ కార్యకర్త సూర్య కుమారి రైతులకు గురువారం వివరించారు. కార్యక్రమంలో సంతోష్‌కుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

కట్నం కోసం వేధింపులు

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని ఆతవ గ్రామానికి తన భర్త చప్ప కృష్ణ కట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నాడని భార్య చప్ప రాజ్యలక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు. వేపాడలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది మార్చి 26న కృష్ణతో తనకు రెండో పెళ్లి జరిగిందని, వివాహమైన రెండు నెలల నుంచే అదనపు కట్నం తేవాలని భర్త, ఆయన కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని, గర్భిణీ అయిన తనను నిత్యం హింసలకు గురిచేశారని వాపోయారు. అబార్షన్ చేయించుకోవాలని హింసించారన్నారు. ఈ విషయమై తన సాలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశామని, పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారని తెలిపారు. అయినా తన భర్త తీరుమారలేదని చెప్పారు. తిరిగి తనపై వేపాడ పోలీసులకు ఫిర్యాదు చేశాడని వాపోయారు. ఇటీవల కాలంలో భర్తపై ఆరాతీయగా, ఇదివరకు మూడు పెళ్లిళ్లు జరిగాయని, మొదటి భార్యను హత్య చేశాడని తెలిసిందని చెప్పారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

వృద్ధుడు అదృశ్యం

ప్రజాశక్తి - వంగర

మండలంలోని సంగాం గ్రామానికి చెందిన సనపతి కుర్మినాయుడు(62) ఈనెల 1న ఇంటి వద్ద నుంచి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు వారి బంధువుల గ్రామాల్లో వెతికారు. కనబడకపోవడంతో ఆయన కుమారుడు సనపతి రాము తన తండ్రికి మతిస్థిమితం లేదని ఇంటి నుంచి తప్పి పోయాడని వంగర పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆర్ జనార్దన్ రావు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT GAJAPATHINAGARAM
I.A.No.229/2023 in O.S.No. 2/2020

BETWEEN:
Sri Y. Babu Rao. ......Plaintiff.
AND:
The State of A.P., rep. by the Principal Secretary, A.R.M.S.P.F., Amaravathi and others. ......Defendants.
To:
Addresses of the Respondent 5 & 6:
5th Respondent:
Sri Tamarapalli Appa Rao, S/o Bandaraiah, Challavanivalasa, Hamlet of Konda Lingalavalasa Village, Mentada Mandal, Vizianagaram District.
6th Respondents:
Sri Tamarapalli Somulu, S/o late Bandaraiah, Challavanivalasa, Hamlet of Konda Lingalavalasa Village, Mentada Mandal, Vizianagaram District.

Take notice that the above petition filed by the petitioner against the respondents is stands posted to **04-09-2023 at 10-30 A.M.** before the above Court for your appearance, failing which the matter will be decided in your absence.

P. Seshadri
Advocate for Petitioners
Vizianagaram

నోటీసు (IA. NOTICE)
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొత్తవలసలో
I.A. 162/2023 in O.S. 71/2023

శ్రీ గోకేడ లక్ష్మణరావు మరియు ఇద్దరు ...పిటీషనర్లు
శ్రీమతి వేలమశెట్టి నరసయ్యమ్మ మరియు ఆరుగురు ...రెస్పాండెంట్లు
టు:
7వ రెస్పాడెంట్:
వెలమశెట్టి (లేటు) వరప్రసాదు కుమారుడు వెలమశెట్టి చైతన్య, నివాసము వీలుపర్తి గ్రామము (బిసికాలనీ) మరియు పంచాయితీ, వేపాడ మండలము, విజయనగరం జిల్లా. పిన్‌కోడ్ : 535281

Hg : 18-8-2023

కోరుచు పిటిషన్ దాఖలు చేసినందున యిందు విషయమై నీకు అక్షేపణలున్న **2023 సం॥ 8 నెల 18 తేదీ ఉదయం 10 గంటలకు** ఖుద్దున గాని, వకీలు ద్వారా గానీ ఈ కోర్టులో హాజరయి కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

గోవేడ అప్పారావు, న్యాయవాది
విశాఖపట్టణము. సెల్: 7989188667

SUIT SUMMON
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొత్తవలసలో
O.S. 71/2023

శ్రీ గోకేడ లక్ష్మణరావు మరియు ఇద్దరు ...వాదులు
శ్రీమతి వెలమశెట్టి నరసయ్యమ్మ మరియు ఆరుగురు ...ప్రతివాదులు
టు:
7వ ప్రతివాది: వెలమశెట్టి (లేటు) వరప్రసాదు కుమారుడు వెలమశెట్టి చైతన్య, నివాసము వీలుపర్తి గ్రామము (బిసికాలనీ) మరియు పంచాయితీ, వేపాడ మండలము, విజయనగరం జిల్లా. పిన్‌కోడ్ : 535281

Hg : 18-8-2023

దావా పరిహారం నిమిత్తం (ప్లయింటు కాపీ జతపరచడమైనది) మీ మీద పై వివరించిన వాజ్యము వాది తెప్పించి నందు వల్ల సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పగా అందువలన **2023 సం॥ 8 నెల 18 తారీఖున పగలు 10 గంటలకు** స్వతహాగా లేక సరిఅయిన భోగట్టా యివ్వబడిన వకీలుగారి ద్వారాగా లేక సరిఅయిన ఏజెంటు మూలముగా ఈ కోర్టులలో హారయ్యేటటట్లు యిందువలన మీకు అజ్ఞాపించడమైనది. మీ ప్రతివాదమునకు ఆధారముగా వుద్దేశించి యుండే దస్తావేజులన్నింటినీ నీ యొక్క స్టేటు మెంటుతో సహా ఆరోజు హాజరుపర్చుటకు మీకు ఉత్తరువు చేయడమైనది. పై చెప్పబడిన దినమందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై వాజ్యమును విమర్శన చేసి తీర్మానించట మగునని మీరు తెలుసుకోవలసినది.

గోవేడ అప్పారావు, న్యాయవాది,
విశాఖపట్టణము. సెల్: 7989188667

IN THE HONOURABLECOURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARM
S.O.P. 6/2023

Between:-
1. Smt. Ramatota Rajarajeswari and another .....Petitioners
And
1.Smt. Nimmala Vijayaand 3 others .....Respondents

నోటీసు

పై నెంబరు Petition లో petitioners గారి కుమారుడు రామతోట సంతోష్ Indian Airforce నందు సార్జంట్‌గా పనిచేస్తూ తేది 26-2-2022 హటాత్తుగా హృద్రోగముతో మరణించి, యిందుల Petitioners ని Respondents 1 నుంచి 3 ఆసామిలను దగ్గర వారసులుగా వదిలివేసినారు. వీరు తప్ప వేరెవరు వారసులు లేనందున, రామతోట సంతోష్ మరణాంతరము వారి యొక్క డెత్ బెనిఫిట్స్ కొరకు 4వ ప్రతివాది అయిన The Public Information officer/ Accounts in Charge, Indian Air Force, 4 MEAF C/o INS CIRCARS, NAVAL BASE. VISAKHAPATNAM -5300014 వారి వద్ద నుండి రాబట్టుకోనుటకు, Petitioners ఈ Succession పిటిషన్ వేసి యున్నారు. సదరు పీటిషన్ తే 24-08-2023ది. విచారణ నిమిత్తము మహారాజశ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. సదరు పిటిషన్ పై ఎవరికీ అయిన ఎటువంటి అభ్యంతరాలు ఉన్న తే 24-08-2023ది పైకోర్టునందు హాజరు అయ్యి వారి అభ్యంతరాలు స్వయముగా గాని వారి తరపున న్యాయవాది ద్వార గాని తెలుపుకోవచ్చును.

Sri Pantula Janaki Rama Joga Rao
Advocate for Petitioners
D.No. 18-5-1, Potturuvari Street,
VIZIANAGARAM-535 002,
Cell: 94407 54398